క్లుప్తంగా

వేలంపాట ఖరారు



వేలంపాట నిర్వహిస్తున్న దృశ్యం

మెళియాపుట్టి: మండలంలోని చాపర గ్రామంలో 2023–24కు సంబంధించి బస్‌కార్ట్ వేలంపాట సోమవారం నిర్వహించారు. పంచాయతీ రూ.98వేలు నిర్ణయించగా.. లక్షా ఐదు వేల రూపాయలకు గ్రామానికి చెందిన గేదెల కృష్ణారావు కైవశం చేసుకున్నారు. 31 మంది గ్రామస్తులు పాటలో పాల్గొని డిపాజిట్ కట్టారు. మండల పరిపాలనాధికారి తిరుపతి పట్నాయక్, సర్పంచ్ బోసి రామారావు, కార్యదర్శి మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం.. ప్రాణదానం



రక్తదానం చేస్తున్న యువకుడు

ఆమదాలవలస: పట్టణంలోని గేటు సమీపంలో గల రామాలయం ఆవరణలో సోమవారం జెమ్స్ ఆస్పత్రి వారి సౌజన్యంతో రక్తదాన శిబిరం నిర్వహించారు. 36 ప్యాకెట్ల బ్లడ్‌ను సేకరించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఆమదాలవలస మున్సిపల్ సచివాలయ కో ఆర్డినేటర్ అల్లంశెట్టి ఉమామహేశ్వరరావు పుట్టినరోజు సందర్భంగా ఈ శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. యువకులు, స్థానికులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన



ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పిస్తున్న వెంకటేష్

ఆమదాలవలస రూరల్: ఆర్థిక అక్షరాస్యతతో కుటుంబం అభివృద్ధి బాటలో నడుస్తుందని యూనియన్ బ్యాంక్ సీఎఫ్ఎల్ ఫీల్డ్ ఇన్‌చార్జి చిగురుపల్లి వెంకటేష్ అన్నారు. మండలంలో పొన్నాంపేట గ్రామంలో ఆర్థిక అక్షరాస్యతపై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబంలో ఉన్న సభ్యులు పొదుపు చేయడం వల్ల భవిష్యత్ అవసరాలకు ఆసరాగా నిలుస్తుందన్నారు. పొదుపు చేయడం ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలన్నారు. బ్యాంకుల్లో ప్రభుత్వ బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఏటీఎం కార్డు వినియోగం, డిజిటల్ మోసాల గురించి వివరించారు. విలేజ్ ఆర్గనైజ్ అసిస్టెంట్ కొల్లి గాయిత్రి, స్వయం సహాయక సభ్యులు, ఉపాధి వేతనదారులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం




పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్

సారవకోట: గర్భిణులు సమతుల్య ఆహారం తీసుకోవాలని అలుదు సెక్టార్ అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సీతారత్నం సూచించారు. మండలంలోని అలుదు అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్వాడలో భాగంగా పౌష్టికాహారం ప్రదర్శనతోపాటు గర్భిణులు బాలింతలకు పౌష్టికాహారంపై సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలని, దీంట్లో ఐరన్, కాల్షియం, ఇతర విటమిన్లు అధికంగా ఉన్న ఆహార పదార్థాలను తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాగిపల్లి దండాశి, వైఎస్సార్‌సీపీ మండల కమిటీ అధ్యక్షుడు వరుదు వంశీకృష్ణ, పార్టీ నాయకులు బోర జ్ఞానేశ్వరరావు, ఏఎన్ఎం రత్నపాప, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మార్కుల గ్రేడింగ్‌లు పూర్తిచేయాలి

హిరమండలం: వివిధ ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లోని విద్యార్థులకు నిర్వహించిన పార్మిటివ్ పరీక్షలకు సంబంధించిన మార్కుల గ్రేడింగ్‌లు పూర్తిచేయించాలని ఎంఈఓ కె.రాంబాబు అన్నారు. స్థానిక ఎమ్మార్సీ కార్యాలయలంలో సీఆర్పీలతో సోమవారం సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం మలుచేస్తున్న ఒంటి పూట బడుల్లో అన్ని పాఠశాలలు సమయపాలన పాటించాలన్నారు. త్వరలో జరగనున్న ఎస్ఏ–2 పరీక్షలకు విద్యార్థులను సంసిద్ధత చేయాలని ఆదేశించారు. పాఠశాలలకు సంబంధించిన రికార్డుల నిర్వహణ ఈ నెలఖారు నాటికి పూర్తిచేయాలన్నారు. మన బడి నాడు–నేడు పనులు మరింత వేగవంతం చేయాలన్నారు. జగనన్న గోరుముద్ద పథకంలో రాగి జావ పంపిణీ పక్కాగా నిర్వహించాలన్నారు. బకాయిపడిన జీతాలు చెల్లించాలని ఎంఈఓకు సీఆర్పీలు వినతిపత్రం అందజేశారు.



పోలాకి: ఈదులవలస ఏపీ మోడల్ స్కూల్ పరీక్ష కేంద్రం వద్ద ప్రశాంత వాతావరణం



ఆమదాలవలస: ఆమదాలవలస ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పరీక్ష రాసి బయటకు వస్తున్న విద్యార్థులు



హిరమండలం: ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పరీక్ష రాసి బయటకు వస్తున్న విద్యార్థులు



కొత్తూరు: కొత్తూరులోని హోలీక్రాస్ ఉన్నత పాఠశాలలో పరీక్ష రాస్తున్న పదో తరగతి విద్యార్థులు

ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు



బూర్జ: బూర్జ హైస్కూల్‌లో పరీక్ష రాసి బయటకు వస్తున్న విద్యార్థులు

పదో తరగతి పరీక్షలు సోమవారం ప్రారంభయ్యాయి. ఉదయం 8:30 గంటలకే పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు చేరుకున్నారు. ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:45 గంటల వరకు విద్యార్థులు పరీక్ష రాశారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు. కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



జలుమూరు: చల్లవానిపేట పరీక్ష కేంద్రం వద్ద బందోబస్తు నిర్వహిస్తున్న ఎస్‌ఐ పారినాయుడు, సిబ్బంది



నరసన్నపేట: నారాయణ స్కూల్ వద్ద విద్యార్థులు, తల్లిదండ్రులు



పాతపట్నం: పాతపట్నం ప్రభుత్వ మోడల్ స్కూల్ వద్ద విద్యార్థులను తనిఖీ చేస్తున్న పోలీసులు



హిరమండలం: స్క్రైబ్ సాయంతో పరీక్ష రాస్తున్న దివ్యాంగ విద్యార్థులు



హిరమండలం: పరీక్ష కేంద్రం వద్ద విద్యార్థులకు తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు



పొందూరు: వావిలపల్లిపేట మోడల్ స్కూల్ కేంద్రం వద్ద పదో తరగతి విద్యార్థులు



మెళియాపుట్టి: చాపర పాఠశాల కేంద్రానికి పరీక్ష రాయడానికి వెళ్తున్న విద్యార్థులు

మహిళలకు ఆర్థిక ఆసరా

- వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్



డ్వాక్రా మహిళలకు చెక్కు అందజేస్తున్న చిరంజీవినాగ్

బూర్జ: మహిళల ఆర్థిక స్వావలంబన దిశగా సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్ అన్నారు. మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో 3వ విడత వైఎస్సార్ ఆసరా సంబరాలు సోమవారం నిర్వహించారు. మండలంలోని 914 సంఘాలకు రూ.5,79,69,024 నమూనా చెక్కును మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా ఏపీఎం పి.బాబూరావు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో చిరంజీవినాగ్ మాట్లాడారు.

ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ హామీని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. పేదల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను టీడీపీ నేతలు చూసి ఓర్వలేక కోర్టుల్లో కేసులు వేసి నిలిపి వేస్తున్నారన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి మహిళలతో కలిసి క్షీరాభిషేకం చేశారు. కేవీకే శాస్త్రవేత్త బి.సునీత ఏర్పాటు చేసిన చిరు ధాన్యాల స్టాళ్లను పరిశీలించారు. ఏపీడీ పాలకొండ నారాయణరావు, ఎంపీపీ కర్నేన దీప, జెడ్పీటీసీ బెజ్జిపురపు రామారావు, మండల ప్రత్యేక ఆహ్వానితుడు కర్నేన నాగేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ మండల కమిటీ అధ్యక్షుడు ఖండాపు గోవిందరావు, ఎంఎంఎస్ అధ్యక్షురాలు బొడ్డేపల్లి రమణమ్మ, వైస్ ఎంపీపీలు బుడుమూరు సూర్యారావు, కరణం కృష్ణమూర్తినాయుడు, పీఏసీస్ అధ్యక్షుడు బగాది నారాయణమూర్తి, డీసీఎంఎస్ డైరెక్టర్ జల్లు బలరాం నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి ఇసాయి వెంకట్రావు, సర్పంచ్ ఏగు అనురాధ, ఉపసర్పంచ్ తొత్తడి కృష్ణ, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

నేడు, రేపు 'జగనన్నే మా భవిష్యత్'



షెడ్యూల్‌ను వివరిస్తున్న నాయకులు

పోలాకి: మండలంలోని 23 సచివాలయాల పరిధిలో 'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమానికి షెడ్యూల్ సిద్ధం చేసినట్లు వైఎస్సార్‌సీపీ మండల కమిటీ అధ్యక్షుడు కణితి కృష్ణరావు తెలిపారు. మండల పరిషత్ సలహాదారు ముద్దాడ బైరాగినాయుడు ఆధ్వర్యంలో సోమవారం సమావేశం నిర్వహించారు. మంగళ, బుధవారాల్లో పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ఆయా సచివాలయాల పరిధిలోని గృహసారథులను కలిసి కిట్లు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. మండల జేసీఎస్ కన్వీనర్ కణితి సత్తిబాబు, పార్టీ యువజన విభాగం నాయకులు రెంటికోట త్రినాథరావు, చింతాడ ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

వాత్సల్యపై అవగాహన కల్పించండి



మాట్లాడుతున్న గొండు సీతారాం

పొందూరు: అభాగ్య పిల్లలను ఆదుకునేందుకు వాత్సల్య పేరిట నూతనంగా ప్రవేశపెట్టిన పథకంపై జిల్లాలో ముమ్మరంగా ప్రచారాన్ని చేయాల్సిన బాధ్యత అంగన్‌వాడీ సిబ్బంది, సూపర్ వైజర్లు, సీడీపీఓలపై ఉందని ఏపీ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుడు డాక్టర్ గొండు సీతారాం అన్నారు. స్థానిక మార్కెట్ కమిటీ కార్యాలయ ప్రాంగణంలో ఐసీడీఎస్ సిబ్బందితో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలోమాట్లాడారు. ఎటువంటి ఆదరణ లేని అభాగ్యులు, ప్రాణాంతక వ్యాధులతో ఉన్న తల్లిదండ్రులు, పేదరికంతో ఇంటి పెద్దను కోల్పోయిన పిల్లలకు నెలకు రూ.నాలుగు వేల చొప్పున ఈ పథకంగా అందుతుందన్నారు. ఎస్ఎంపురం ఐసీడీఎస్ పరిధిలో పొన్నాడ, తెప్పరేవు, ఎస్ఎంపురం, జలిపినాయుడుపేట, లక్ష్ముడుపేట, ధర్మవరం, ముద్దాడపేట, కేకే నాయుడుపేట, తాడివలస, పెనుబర్తి, కోటిపల్లి, లైదాం, మొదలవలస, కుంచాలకుర్మయ్యపేట, సంతవురిటి, దవళపేట, వెలగాడ, గెడ్డకంచారం తదితర గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాల పనితీరు బాగోలేదన్నారు. ఆయా కేంద్రాల సిబ్బంది, సూపర్‌వైజర్లు పనితీరును మార్చుకోవాలన్నారు. జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్‌పర్సన్ శ్రీలక్ష్మి మాట్లాడుతూ బాలల న్యాయ ఆదరణ, సంరక్షణ చట్టం 2015 అనుసరించి ఇల్లు లేని పిల్లలు, ప్రకృతి వైపరీత్యాలు ఎదుర్కొనే పిల్లలు, బాల కార్మికులు, అక్రమ రవాణా, దాడులకు గురైన బాలలు, బాలయాచకులు తదితరులు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి అర్హులన్నారు. స్థానిక ఐసీడీఎస్ సీడీపీఓ పాపినాయుడు మాట్లాడుతూ ఈ పథకంలో చేరాలనుకేవారి వార్షికాదాయం రూ.72 వేలు, పట్టణ ప్రాంతాల వాసులకు రూ.96 వేలకు మించరాదన్నారు. డీసీపీఓ రమణ, సీడబ్ల్యూసీ సభ్యుడు ఎం.గన్నెప్పడు, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ కొండలరావు, సీఆర్పీఎఫ్ కో కన్వీనర్ శేఖర్, జిల్లా కన్వీనర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

గులాచిపోలమ్మ తల్లికి చల్లదనం



ముర్రాటలతో ఊరేగింపుగా వస్తున్న భక్తులు

మెళియాపుట్టి: మండలంలోని పూలసారిలో గ్రామదేవత గులాచిపోలమ్మ తల్లి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. గ్రామస్తులు 101 ఘటాలతో గ్రామదేవతకు సోమవారం చల్లదనం చేశారు. గతరెండు రోజులుగా ప్రత్యేక పూజలను నిర్వహిస్తున్నారు.గ్రామంలోని మహిళలందరూ కలిసి మొక్కులు చెల్లించుకున్నారు. గులాచి పోలమ్మతల్లి గ్రామాన్ని చల్లగా చూడాలని కోరుకున్నారు. ఈ గ్రామం ఆంధ్రాలో ఉన్నప్పటికీ ఒడిశా సంప్రదాయాలను పాటిస్తూ పూజలు చేస్తారు. రైతులు అధికంగా ఉండటంతో ప్రతీ ఏడాది పంటలు సుభిక్షగా పండాలని కోరుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు. మంగళవారం నాటితో ఉత్సవాలు ముగుస్తాయని గ్రామ పెద్దలు చెప్పారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన బంధువులతో గ్రామంలో సందడి నెలకొంది.

అధికారులు సహకరించాలి

సరుబుజ్జిలి: విధివంచితులైన అభాగ్యులకు మిషన్ వాత్సల్య పథకం ద్వారా ఆర్థికచేయూత అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు వచ్చాయని, దీనికి అధికారులు సహకరించాలని వైఎస్సార్‌సీపీ నాయకుడు, ఏఎంసీ మాజీ చైర్మన్ బద్రి రామారావు అన్నారు. ఈ మేరకు సోమవారం విలేకరులతో మాట్లాడారు. అభ్యాగుల పేరుపై సంవత్సర ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.72వేలుగా నిబంధన ఉనందన్నారు. ఈ మేరకు అర్హులకు ఆదాయ ధ్రువపత్రాలు ఇచ్చేందుకు కొంతమంది రెవెన్యూ అధికారులు అలసత్యం వహిస్తున్నారని ఆరోపించారు. అధికారులు స్పందించకపోతే న్యాయస్థానాలను ఆశ్రయిస్తామన్నారు.

శ్రేయామిశ్రోకు నాట్యసిరి అవార్డు



శ్రేయామిశ్రో

పాతపట్నం: పాతపట్నం హౌసింగ్ బోర్డు కాలనీకు చెందిన శ్రేయామిశ్రో నాట్యసిరి అవార్డు అందుకుంది. విజయవాడ తుమ్ములపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో ఇటీవల జరిగిన ఉగాది ఉత్సవాల్లో భాగంగా నాట్యోత్సవం కార్యక్రమంలో చేసిన నృత్య ప్రదర్శనలో సత్తాచాటింది. భరతనాట్యం, కూచిపూడి, జానపదం విభాగాల్లో సుమారు 700 మంది పాల్గొన్నారు. ఈ పోటీల్లో శ్రేయామిశ్రోకు చేసిన నృత్య ప్రదర్శన అందర్నీ ఆకట్టుకుంది. మిశ్రోకు ఘంటశాల ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల ప్రిన్సిపాల్ కె.గోవిందరాజన్ అవార్డు, మెమెంటో అందించారు. నాట్య గురువు అర్చన ఉషశ్రీ తదితరులు పాల్గొన్నారు.

119 మందికి కంటి పరీక్షలు

కొత్తూరు: స్థానిక వేంకటేశ్వరస్వామి ఆలయం ఆవరణలో డాక్టర్ వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా 119 మంది అవ్వాతాతలకు కంటి పరీక్షలను స్థానిక ఆప్తాలమిక్ ఆఫీసర్ ఇప్పిలి జానకిరామయ్య సోమవారం నిర్వహించారు. 27 మందిని శస్త్ర చికిత్సలకు గుర్తించారు. శ్రీకాకుళం ప్రభుత్వ ఆస్పత్రిలో ఐఓఎల్ ఆపరేషన్లు చేయిస్తామన్నారు. ఆపరేషన్ తరువాత బ్యాంకు ఖాతాలోకి రూ.1575 ప్రభుత్వం జమ చేస్తుందన్నారు.

పార్టీ బలోపేతానికి కృషిచేయాలి



సచివాలయ కన్వీనర్లకు పార్టీ కిట్లు అందిస్తున్న తులసీదాస్

సారవకోట: వైఎస్సార్‌సీపీ బలోపేతానికి సచివాలయ కన్వీనర్లు కృషి చేయాలని సచివాలయాల మండల కన్వీనర్ నక్క తులసీదాస్ సూచించారు. మండలంలోని బుడితి, చీడిపూడి సచివాలయాల కన్వీనర్లు, వలంటీర్లు, పార్టీ నాయకులతో సోమవారం సమావేశం నిర్వహించారు.

ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో వివరించాలన్నారు. మాజీ ఎంపీటీసీ నిక్కు కృష్ణారావు, పార్టీ నాయకులు చిట్టియ్య, నిక్కు రాజశేఖర్, జాడ లక్ష్మణమూర్తి, మెండ రామకృష్ణ, గోపి తదితరులు పాల్గొన్నారు.

సమాజ సేవతో ప్రత్యేక గుర్తింపు



విద్యార్థులకు మెమెంటోలు అందజేస్తున్న దృశ్యం

ఆమదాలవలస రూరల్: సమాజ సేవ చేయడం బాధ్యతగా గుర్తిస్తే పేదరికాన్ని నిర్మూలించగలమని శివానీ ఇంజినీరింగ్ కాలేజ్ డైరెక్టర్ సనపల నర్సింగరావు అన్నారు. మండలంలోని చిట్టివలస గ్రామంలో ఆమదాలవలస ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో వారం రోజులపాటు నిర్వహించిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం సోమవారంతో ముగిసింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన నర్సింగరావు మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి పథంలో నడవాలంటే అందరూ కలిసికట్టుగా ఉండాలన్నారు. ప్రజలను చైతన్యవంతులు చేసే బాధ్యత యువతపై ఉందన్నారు. గ్రామాల్లో చాలా మందికి అవగాహన లేకపోవడం వలన ప్రభుత్వ పథకాలకు దూరమవుతున్నారన్నారు. సమాజంలో సేవకు ఎంతో గుర్తింపు ఉందన్నారు. వారం రోజులపాటు గ్రామంలో సేవలు అందించిన వలంటీర్లకు అభినందనలు తెలిజేసి, మెమొంటోలు అందజేశారు. కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ సందీప్, రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ జె.వెంకటేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ పీఓ జలుమూరు రవిబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

వాత్సల్య పథకానికి దరఖాస్తు చేసుకోవాలి

కొత్తూరు: మిషన్ వాత్సల్య పథకం లబ్ధిదారులు ఎంపిక కోసం ఈ నెల ఐదో తేదీలోగా అర్హత గల అభ్యర్థులు అంగన్‌వాడీ కేంద్రాలకు దరఖాస్తులు చేసుకోవాలని స్థానిక సీడీపీఓ టి.విమలరాణి సోమవారం తెలిపారు. తల్లిదండ్రులు మృతి చెందిన పిల్లలు, తల్లి, తండ్రి లేని పిల్లలతోపాటు అనాథ పిల్లలు, తల్లి, తండ్రి దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతున్న తల్లిదండ్రుల పిల్లలు ఈ పథకానికి అర్హులన్నారు. సున్నా నుంచి 18 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న పిల్లు అర్హులన్నారు. ఈ పథకానికి ఎంపికైన వారికి నెలకు రూ.4వేలను ప్రభుత్వం అందిస్తుందన్నారు.

నేడు అధికారులతో సమావేశం

హిరమండలం: మండలంలోని అన్నిశాఖలకు సంబంధించిన అధికారులతో మంగళవారం సాయంత్రం 3 గంటలకు స్థానిక మండల పరిషత్ కార్యలయ సమావేశ మందిరంలో టెక్కలి సబ్ కలెక్టర్ రాహుల్ కుమార్‌రెడ్డి సమీక్ష నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ బి.శైలజ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం స్పందన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ సచివాలయాల్లో నిర్వహిస్తున్న స్పందనలో వచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి ఎప్పటికప్పుడు వాటిని పరిష్కరించాలన్నారు. సమీక్ష సమావేశానికి అధికారులు విధిగా హాజరుకావాలన్నారు. తహసీల్దార్ బి.మురళీమోహన్, ఎంఈఓ రాంబాబు, ఏఓ సంధ్య వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నిధుల మంజూరుకు కృషి

బూర్జ: మండలంలోని పెద్దపేటలో డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం పరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి.వి.కె.భగవాన్ ఆధ్వర్యంలో పాలక మండలి సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పరిశోధనా స్థానం పాలక మండలి బోర్డు సభ్యుడు లక్ష్మీనారాయణ హాజరయ్యారు. పాలక మండలి సభ్యుల ప్రధాన సమస్యలను వివరించారు. సభ్యులు క్షేత్రస్థాయిలో పర్యటించారు. పరిశోధనా కేంద్రానికి వసరమైన వసతులు కల్పనకు నిధుల మంజూరుకు కృషి చేస్తామన్నారు. ఇటీవలన ఆమదాలవలసలో యంత్రం ద్వారా కొబ్బరి చెట్లు ఎక్కే విధంగా శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షకులకు యంత్రాలు అందజేశారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఖండాపు గోవిందరావు, పెద్దపేట ఉపసర్పంచ్ వెంకటప్పలనాయుడు, రైతులు పాల్గొన్నారు.

ఆక్రమణల పరిశీలన

కొత్తూరు: మండలంలోని మెట్టూరు బిట్–1 ఆర్ఆర్ కాలనీకి అనుకుని ఉన్న వంశధార మిగులు భూమిలో అక్రమంగా నిర్మిస్తున్న ఆలయం నిర్మాణ పనులతోపాటు ఆక్రమణలను తహసీల్దార్ పి.బాల, ఆర్ఐ గిరీష్ పట్నాయక్ సోమవారం పరిశీలించారు. మిగులు భూమిలో ఆలయం కట్టడంతోపాటు ఆక్రమణలు జరుగుతున్నట్లు వంశధార ఇంజినీరింగ్ అధికారులకు కొంతమంది ఫిర్యాదు చేశారు. వంశధార జేఈ బి.శ్రీకాంత్ స్పందిస్తూ.. మిగులు భూమిలో నిర్మిస్తున్న ఆలయ పనులు నిలుపుదల చేసి, భూమిని ఖాళీ చేయించాలని తహశీల్దార్‌కు పోటీ నోటీస్ ద్వారా తెలియజేశారు.

6న మండలమ్మ తల్లి వార్షికోత్సవం

సరుబుజ్జిలి: పురుషోత్తపురం ఇలవేల్పు మండలమ్మ తల్లి వార్షికోత్సవం ఈ నెల 6న నిర్వహించనున్నారు. ఈ మేరకు కమిటీ సభ్యులు మంగళవారం ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా అమ్మవారికి కుంకుమ పూజలు, అన్నప్రసాదవితరణ, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడునని తెలిపారు.

జాబుకార్డున్న వారందరికీ ఉపాధి



ఉపాధి పనులు ప్రారంభిస్తున్న మాజీ ఎంపీపీ సాంబశివరావు

ఎల్.ఎన్.పేట: ఉపాధి హామీ పథకం జాబ్‌కార్డున్న వేతనదారులందరూ పనులకు వెళ్లాలని వైఎస్సార్‌సీపీ నాయకుడు, మాజీ ఎంపీపీ శిమ్మ సాంబశివరావు అన్నారు. మండలంలోని గొట్టిపల్లి గ్రామంలో ఉపాధి పనులను సోమవారం ప్రారంభించారు. రైతులకు ఉపయోగపడేలా పనులు చేయాలన్నారు. సర్పంచ్ వాన తవిటయ్య, ఉపాధిసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.